# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

బుధవారం 24 ఏప్రిల్ 2024

పేజీలు : 13


## బీజేఎంసీలో మహిళా ఉద్యోగినిపై... ఉన్నతాధికారి వేధింపులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మహిళా ఉద్యోగినిపై ఓ ఉన్నతాధికారి వేధిస్తుండ టం కార్పోరేషన్ కార్యాలయంలో కలకలం రేపింది. ఈ విషయంపై సదరు మహిళా ఉద్యోగిణి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో మంగ ళవారం జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ విచారణ నిర్వహించారు. వివరాల ప్రకారం... మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగినిపై ఉన్నతాధికారి మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడుతున్నాడు. రోజురోజుకు పెరిగిన వేధింపులను భరించలేక మహిళా ఉద్యోగిని సీడీఎంఏ అధికారిణి దివ్యకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు స్పందించిన దివ్య జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ఉమాను విచారణ జరిపించాలని ఆదేశించారు. దివ్య ఆదేశాలతో మంగళవారం ఉమా మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో విచారణ జరిపి నివేదిక పంపించారు. ఈ మేరకు బాధితురాలు మాట్లాడుతూ.. ఉన్నతాధికారి వేధింపులకు తాను మాత్రమే కాకుండా ఇతర మహిళా ఉద్యోగిణులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను ఫిర్యాదు చేశాననే కోపంతో ఏదో రకంగా వేధించి ఉద్యోగంలో బదిలీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. బీజేఎంసీ కార్యాలయంలో మహిళా ఉద్యోగస్తులకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.

## విడతల వారీగా...

# కాంగ్రెస్ మోసాలు



- అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్ట్-1 విడుదలయ్యాయి
- పార్లమెంట్ ఎన్నికలకు ముందు పార్ట్-2 సీక్వెల్ నడుస్తుంది
- తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్ రెడ్డి, మహేందర్ రెడ్డిలకు మీరే బుద్ధి చెప్పాలి
- పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- కాసాని నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన కేటీఆర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) ః అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచిందని,పార్లమెంట్ ఎన్నికల కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టు లోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేం ద్ర నగర్‌లో నిర్వహించిన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కా సాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో ఆయ న పాల్గొన్నారు.నామినేషన్ సందర్భంగా బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో రోడ్‌షోని నిర్వహించారు.ఈ రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలి పించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతార న్నారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుందని అన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

**★ రంజిత్ రెడ్డి, మహేందర్ రెడ్డిలు పిరికిపందల్లా పారిపోయారు**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అను భవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశార ని కేటీఆర్ ఆరోపించారు.ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి

మిగతా 2లో



## అన్నివర్గాల మద్దతు మోడీకే

- బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- శోభ యాత్రలో పాల్గొన్న చేవెళ్ల బీజేపీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) ః శోభా యాత్రలతో భారతదేశం లో సంస్కృతీ, సాంప్రదాయా లు పెంపొందడంతో పాటూ దేశ భక్తి కూడా పెరుగుతుం దని చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొం డా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. హనుమాన్ జయంతిని పురస్క రించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్‌లో నిర్వహించిన శోభా యాత్రలో ఆయన పాల్గొ న్నారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యువతలో భక్తి భావం పెర గడం దేశ ఐక్యతకు చిహ్నామని ఆయన చెప్పారు. 15 ఏళ్లుగా శంషాబాద్‌లో శోభా యాత్ర నిర్వహిస్తున్న స్థానిక యువకులను కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభినం దించారు. అయితే ఓ వైపు యువకుల్లో భక్తి భావం పెరుగుతుండగా కొందరు దుర్మార్గులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం హనుమాన్ గుడిని కూల్చి వేయడా న్ని ఆయన తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

***ఈ 20 రోజుల కష్టపడండీ... ఆ తరువాత మీకు అండగా ఉంటా : విశ్వేశ్వర్ రెడ్డి***

తాండూరుః పరీక్షలు రాసే విద్యార్థుల మాదిరి బీజేపీ కార్యకర్తలు సంసిద్ధం కావాలని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ... బూత్ కమిటీలే పార్టీకి

మిగతా 2లో

## నా ఆశ-నా శ్వాస చేవెళ్ల ప్రజలే

### ఎన్నికల ప్రచార సభలో ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజీత్‌రెడ్డి, రాజేంద్రనగర్ కాంగ్రెస్ నాయ కులు బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్-శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేకర్ యాదవ్‌ల ఆద్వర్యంలో శంషాబాద్ తొండుపల్లిలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ రాజేంద్రనగర్ వ్యాప్తంగా కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గం కాంగ్రేస్ నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి రంజీత్‌రెడ్డి మాట్లాడుతు... నేడు దేశానికి కాంగ్రేస్ పార్టీ అవసరం ఎంతో అవసరం తెలం గాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలు అమలు అవుతున్న విధానాన్ని దేశ ప్రజలు గమని స్తున్నారన్నారు. నన్ను కాంగ్రేస్ పార్టీ కుటుభ సభ్యులు చాలాబాగా ఆదరిస్తున్నారు వారికోసం చేవెళ్ల ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన

మిగతా 2లో

## రూ.కోటి విలువ చేసే...

# సర్కారు భూమికి ఎసరు!



- సమాధులను తొలగించి మరీ కబ్జాకు యత్నం
- ధారూర్ మండలం కేరెల్లి సర్వే నెంబర్ 71లో మొత్తం 7.20 ఎకరాల ప్రభుత్వ భూమి
- రియల్ ఎస్టేట్ వ్యాపారిపై పోలీసులకు పిర్యాదు చేసిన వైనం
- ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జాలకు పాల్పడుతున్నారంటూ స్థానికుల ఆరోపణ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) ః భూముల ధరలకు రెక్కలు రావడంతో మనుషుల్లో ఆశ పెరిగిపోయి కాళీ జాగా ఎక్కడ కని పిస్తే అక్కడ కబ్జాలకు పాల్పడుతూ అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. చివరికి ప్రభుత్వ భూములలో ఉన్న సమాధుల స్థ లాలను కూడా వద లడం లేదు. తాజా గా వికారాబాద్ జిల్లా ధారూరు మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో శివారులో మన సర్వే నెంబర్ 71 లో సుమారు 7 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమి కలదు. అయితే దానికి అనుకొని

మిగతా 2లో

## నా ఆశ-నా శ్వాస చేవెళ్ల ప్రజలే



**మొదటిపేజీ తరువాయి...** తెలిపారు. చేవెళ్ల పార్లమెంటు ప్రజలే నాకు ఆశ శ్వాస వారికోసం నేను ముఖ్యమంత్రి ఆద్వర్యంలో సేవచేసుకుంటాన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో ఒక సెట్టు నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో భారీ నామినేషన్ ర్యాలీతో 25 ఏప్రిల్ రోజు న మరొక నామినేషన్ వేసామని కార్యకర్తలు ప్రతీ ఒక్కరు వచ్చి మీ మద్దత్తును తెలుపాలని అన్నారు. ఓట్ల ముందు దండాలు బెట్టే నాయకలు కాదు నిరంతరం ప్రజల మధ్యలో వుండే నాయకుడే వుండాలి అది మీ రంజీత్‌రెడ్డి గత 5 ఏళ్లలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితిలో నిరూపించుకున్నారన్నారు. మీకు ఎల్లప్పుడు అండదండగా వుంటా మీరు కాంగ్రేస్ పార్టీ చేయి గుర్తుపై ఓటేసి మీరంజీతన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రనమంలో జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, రాజేంద్రనగ్ కాంగ్రేస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొని విజయ వంతం చేశారు.

# విడతల వారీగా... కాంగ్రెస్ మోసాలు

**మొదటిపేజీ తరువాయి...** చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారని ఎద్దేవ చేశారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అని ఆయన అన్నారు. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడడన్నారు. అలాంటి కాసానిని గెలిపించాలని కోరారు. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలన్నారు.

**★ *కాంగ్రెస్ చేత మళ్లీ మోసపోదామా..?***

అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందన్నారు. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు.



మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అయితదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సభితా ఇంద్రా రెడ్డి, రాజేంద్రనగర్, చేవెళ్ల, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు టి. ప్రకాష్ గౌడ్,కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ,తాండూరు,వికారాబాద్, పరిగి మాజీ ఎమ్మెల్యేలు ఫైలెట్ రోహిత్ రెడ్డి, డా.మెతుకు ఆనంద్, కె.మహేష్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాసాని వీరేష్ ముదిరాజ్,నాయకులు నాగేందర్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రూ.కోటి విలువ చేసే... సర్కారు భూమికి ఎసరు!



**మొదటిపేజీ తరువాయి...** రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన సలీం అనే వ్యక్తి భూమి ఉంది. అయితే అతడికి సమాధులు ఉన్న ప్రభుత్వ భూమిపై కన్ను పడినట్టుంది. అయితే అదే గ్రామానికి చెందిన బాల్‌రాజ్ అతని అవ్వ తాతలకు చెందిన సమాధులను తొలగించి ఆ భూమిని కబ్జా చేసేందుకు చదును చేయడం గమనార్హం.అయితే బాల్ రాజ్ అనే వ్యక్తికి వారసత్వ భూములు గ్రామంలో లేక పోవడంతో 2009 మార్చి మాసం లో ప్రభుత్వ భూమి అయిన సర్వే నెంబర్ 71లో వారి తాత,అవ్వలను సమాధి చేసి ప్రతి ఏటా నివాళులు అర్పిస్తారు. ఇక ఇప్పుడు ఆ సమాధులను లేకుండా జేసిబితో తొలగించి ప్రభుత్వ భూమిని కబ్జాకు యాత్నిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి సలీం అనే వ్యక్తి పై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి అట్టి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# రంజిత్‌రెడ్డి నామినేషన్ దాఖాలు

- 25న మరో సెట్ వేయనున్న కాంగ్రెస్ అభ్యర్థి
- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో భారీ ర్యాలీ
- చేవెళ్లలో కాంగ్రెస్‌దే విజయమన్న రంజిత్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి మంగళ వారం రాజేంద్రనగర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో గల ఆర్ఓ కార్యాలయంలో తన మొదటి సెట్ నామినేషన్ దాఖాలు చేశారు.అంతకుముందు ఆయన తన తల్లి ఆశీర్వదం తీసుకున్నారు.అదే విధంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....శుభప్రదమైన ఆంజనేయ స్వామి జయంతి రోజున నేను నా మొదటి సెట్ నామినేషన్ వేయడం ఆ భగవంతుడి దివ్యమైన ఆశీస్సులుగా భావిస్తున్ననని తెలిపారు.తన రెండో సెట్ నామినేషన్‌ను ఈ నెల25వ తేదీ(గురువారం)న జన ప్రభంజనంతో జైత్రయాత్రగా భారీ ర్యాలీగా కదలి చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి తెలంగాణ ముఖమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్సీ) అభ్యర్థిగా చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంకకు గురువారం నామినేషన్ సమర్పించనున్నానని తెలిపారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి భారీ సంఖ్యలో రావాలని ప్రతి ఒక్కరూ రావాలని ఆయన కోరారు.నామినేషన్ దాఖాలు కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రె డ్డి, చేవెళ్ళ, రాజేంద్రనగర్ ఇంఛార్జీలు భీం భరత్ , కస్తూరి నరేందర్ తదితరులున్నారు.

**హస్తం గుర్తుకు ఓటు వేసి మీ సేవకున్ని గెలిపించుకోండి : సీతా రంజిత్‌రెడ్డి**

రాజేంద్రనగర్ : కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేసి ఆ పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని, మరోమారు మీకు సేవచేసే భాగ్యాన్ని ఆయనకు కల్పించాలిని చేవెళ్ల తాజామాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రంజిత్ రెడ్డి తరఫున ఆయన సతీమణి గడ్డం సీతారెడ్డి మంగళవారం నాడు రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మణికొండ మున్సిపాలిటీ, ఐదొవ వార్డు, పాషా కాలనీలోని హ్యాపీ హోమ్స్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భం సీతారెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే పేదలకు ఆరు గ్యారెంటీలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ ఇచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలంటే... హస్తం గుర్తుకే ఓటేయాలని ఆమె విజప్తి చేశారు.

# అన్ని వర్గాల మద్దతు మోడీకే

## బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** పునాదులు అని మరియు రానున్న 255 గంటలలో ప్రతి గడపను వీలైనన్ని సార్లు తట్టాలని కోరారు. సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుంది. మందు, బిర్యానీల పంపిణియే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని, సిఏఏ పథకాన్ని ముందుగా కాంగ్రెస్ పార్టీ నే తెచ్చిందని, బాబ్రీ మసీదును కూల్చింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను బీజేపీ చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. గెలుపే లక్ష్యంగా చిత్తశుద్ధి తో పనిచేసి బీజేపీ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తాండూరులో బీజేపీ మొదటి స్థానంలో ఉంటే మూడవ స్థానానికి పరిమితమైనది కాంగ్రెస్ పార్టీ అని, మోడీ వలన గెలుపు సుస్థిరం కానీ ఆ గెలుపు ప్రతి కార్యకర్తకు చెందాలని, ప్రతి కార్యకర్తకు తోడుంటానని భవిష్యత్తు మీ అభ్యున్నతికి పాటు పడతానని అన్నారు.



***బీజేపీలో చేరిన 200 మంది నాయకులు***

ఈ సందర్భంగా మోడీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా తాండూరు ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు ముజీబ్‌తో పాటు సుమారు 200మంది వివిధ పార్టీలకు చెందిన సర్పంచులు, నాయకులు కార్యకర్తలు బిజెపి కండువా ధరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

***మల్లోసారి మోడీనే ప్రధాని : కొండా సంగీతా రెడ్డి***

దేశంలో కుల, మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని కొండా సంగీతా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని



మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఆమె తన భర్త, చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ... మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. మోదీ ఆర్థిక విధానాలు, సంస్కరణల ఫలితంగానే దేశం ఇవాళ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో ఎదిగిందని ఆమె చెప్పారు. మరి కొద్ది రోజుల్లోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించడానికి మోదీని మరోసారి గెలిపించాల్సిన అవసరం ఉందని కొండా సంగీతా రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృద్ధి పథంలో నడిపించొచ్చని కొండా సంగీతా రెడ్డి సూచించారు. ఈ ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది

● మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః కాంగ్రెస్ ప్రభుత్వంపై పురిటిలోనే వ్యతిరేకత మొదలయ్యిందని, కేసీఆర్ పాలననే బాగుండెనని ప్రజలు చర్చించుకుంటున్నారని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఐలోపేతంలో భాగంగా మేడిపల్లిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులు, పార్టీ శ్రేణులు,ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి గారడీ మాటలతో ఇచ్చిన ఆరు గ్యారంటీలు 4 నెలలకే ఆవిరైపోతుండడంతో ప్రజలు అయోమయంలో ఉన్నారని విమర్శించారు కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి యావత్ దేశ ప్రజల మన్ననలు పొందిందని అన్నారు. ఇంటింటికి తాగు నీరు, పంట పొలాలకు సాగు నీరు నిరాటంకంగా అందించిన కేసీఆర్ పాలనపై ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పాలన మొదలైన నాటి నుంచి తాగు, సాగు నీరు దొరకక ప్రజలు అరిగోస పడుతున్నారని, కరెంట్ కష్టాలు మరో వైపు వేదిస్తున్నాయని మండిపడ్డారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ బూటకమని, గతంలో ఇచ్చిన పింఛన్లు సైతం సరిగ్గా ఇవ్వడం లేదంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సర్కార్ బేజారెత్తుతున్న ప్రజలు యూటర్న్ తీసుకుంటున్నారని చెప్పారు. ఆ పార్టీలో చేరిన నాయకులకు కనీస గౌరవం కరుపవడం, ప్రజల్లో వ్యతిరేతతో తిరిగి సొంత గూటికి చేరుకోవాలనే తలంపు వారి మదిలో మెదలుతోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్కు బ్రహ్మ రథం పట్టబోతున్నారని, కారు గుర్తుకు ఓటేసేందుకు మూకుమ్మడిగా సంసిద్ధులవుతున్నారని ఆయన చెప్పారుతెలిపారు. పీర్జాదిగూడ బల్దియా మేయర్ వెంకట్ రెడ్డి, పాలకమండలి సమిష్టి నిర్ణయాలతో అభివృద్ధిలో రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. మనమందరం ఐక్యంగా ఉంది మల్కాజిగిరి పార్లమెంట్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని గెలిపించుకుంటే మనలో ఒకడిగా మసలుతూ నియోజకవర్గం సమగ్రాభివృద్ధిలో తన వంతు పాత్ర నిర్వర్తిస్తారని అన్నారు. నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ లోకసభ అభ్యర్థిగా బరిలో ఉన్న రాగిడిని గెలిపించుకోవడం మన అందరి భాధ్యత అన్నారు. బుధవారం జరిగే నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పీర్జాదిగూడ నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్ కౌడే పోచయ్య, మధుసూధన్ రెడ్డి, ఎంపల్ల అనంత రెడ్డి, నాయకులు రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, పైళ్ల ప్రభాకర్ రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ మహిళ అధ్యక్షుడు నిర్మల, డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు

● జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(ఏప్రిల్23)ఃజిల్లాలో 18 సం. లోపు ఆడపిల్లలకు, 21 సం. లోపు మగపిల్లలకు వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.మంగళవారం సమీకృత కార్యాలయాల సమావేశము హాలు నందు శిశు సంక్షేమ శాఖ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....పోలీస్, రెవెన్యూ ,గ్రామ పంచాయతి అధికారుల దృష్టికి వచ్చిన బాల్య వివాహాలను ఆపాల్సిన బాద్యత మన అందరి పై ఉందన్నారు. పూజారులు, పాస్టర్స్ మరియు ఖాజీలు, మొదటగా మీ దగ్గరికి వచ్చి పెళ్లి ముహూర్తం కోసం తేదీ ఫిక్స్ చేయమని అడగడానికి వచ్చినప్పుడు అప్పుడే మీరు ముందే వాళ్ళ అమ్మాయిది అబ్బాయిది డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్తీసుకురమ్మని అడగాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన అమ్మాయికి మరియు 21 సంవత్సరాలు నిండిన అబ్బాయికి మాత్రమే పెళ్లి చేయాలి, తప్పకుండా మీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని అన్నారు . బాల్య వివాహాలు జరగకుండా డిపార్ట్మెంట్ చాలా కఠిన చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.18 సంవత్సరాల లోపు ఉన్న వారు సొంతంగా నిర్ణయాలు తీసుకునే ఆలోచన ఉండరాదని, బాల్య వివాహాలను ప్రోత్స హించే వారినివిడిచి పెట్టేది లేదని అన్నారు. అంగన్ వాడి టీచర్లు ఈ విషయం పై పిల్లల తల్లి తండ్రులకు అవగాహనా కలిపించాలనీ అన్నారు. బాల్య వివాహాలు జరుగుతునట్లు మీ దృష్టికి వస్తే సంబంధింత శాఖాకు సమాచారమివ్వాలని,ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్య, పోషకాహారం, బాల్య వివాహాలు, చట్టపరమైన హక్కులు మరియు వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం వంటి సమస్యలపై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు.ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే వారి తల్లి తండ్రులపై , వారికీ సహకరించిన, ప్రోత్సహించిన ,పెళ్లి చేసుకున్న వరుడు శిక్షకు అర్హులన్నారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు చెడిపోతున్నారు కాబట్టి కాలేజీలలో స్కూళ్లలో విద్యార్థులకు సమావేశాలు ఏర్పాటు చేసుకొని బాల్య వివాహాలపై పూర్తి అవగాహనా కలిపించాలన్నారు. వికారాబాద్ జిల్లాలో 2023 సంవత్సరంలో మొత్తం బాల్య వివాహాలు 138 జరిగాయని, అడ్వాన్స్ టెక్నాలజీ ఉన్న రోజుల్లో కూడా ఇంకా బాల్య వివాహాలు జరగడం అంటే మనం ఇంకా ఏ స్థాయిలో ఉన్నామో అర్థమవుతుంది అని అన్నారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ మాట్లాడుతూ.... బాల్య వివాహాలు నిర్మూలించడం సమాజంలో అందరి బాధ్యత కాబట్టి పెళ్లి అని ఎవరైనా బంధువులు వచ్చి పత్రికా ఇచ్చినట్లయితే వారిని వెంటనే వివరాలు అడిగి తెలుసుకోవాలని, అమ్మాయి వయస్సు అబ్బాయి వయస్సు ఎంత అని అడిగి తెలుసుకుని వాళ్ళు 18 సంవత్సరాలు నిండకముందే అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండకముందే అబ్బాయికి పెళ్లి చేసినట్లయితే ఆ పెళ్లిని ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్లు, జిల్లాలోని పూజారులు, పాస్టర్స్, కాజీలు , సఖి, డి సి పి యు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక మాతను దర్శించుకున్న మాజీ ఎంపీ కొండా

● కొండా కు తీర్థ ప్రసాదాలు ఇచ్చిన పూజారులు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః తాండూరు పట్టణంలో నీ వాల్మిక్ నగర్ లో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం నాడు చేవెళ్ల పార్లమెంట్ నుండి బీజేపీ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి తొ పాటు బీజేపీ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి కొండకు తీర్థ ప్రసాదాలు అందించారు కొండను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లలిత, ఆలయ కమిటి ఛైర్మన్ దర్మిది రవిశంకర్, నేతలు పాండు,నాగరాజ్. స్వంతయ్య, మల్లికార్జున్. తదితరులు పాల్గొన్నారు.



అమ్మ వారి సన్నిధిలో కొండా

## ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి జాతర ఉత్సవాలు



సంగాయిపల్లిలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23): హనుమాన్ జయంతి సందర్భంగా కొడంగల్ మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని సంగాయిపల్లిలో శ్రీ అభయాంజనేయస్వామి జాతర సందర్భంగా మంగళవారం స్వామివారికి పంచామృత అభిషేకం, సింధూర లేపనం, పుష్పార్చన అలంకరణ, నైవేద్యం, మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవను భక్తులు వైభవంగా నిర్వహించారు. సంగాయిపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆలయంలో పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు. జాతర ఉత్సవాల్లో భాగంగా రాత్రి భజనలు, బుధవారం పెరుగు బసంతం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నేడు కుల్కచర్ల లో జరిగే కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలి

● డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి
● కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్.ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ఃనేడు కుల్కచర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు నిర్వహించే కార్నర్ సమావేశానికి కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు రంజిత్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విచ్చేయున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ కనకం మొగలయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా యూత్ నాయకులు కుమ్మరి స్వామి, స్థానిక ఎంపీటీసీ ఆనందం, కార్మూరి రాంరెడ్డి, మోత్కూరు వెంకటేష్, షర్ఫుద్దీన్, ఎల్లయ్య, ఐలగారి కృష్ణయ్య, రాములు, వెంకటయ్య గౌడ్, గాదె వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి.

● పక్షులు,పశువుల కోసం నీటి తొట్టెలలో నీటిని పెట్టాలి
● టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్(ఏప్రిల్23)ః

తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పాడకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన జిల్లాలో తాగునీటి సరఫరా పై మిషన్ భగీరథ ,మున్సిపల్ కమిషనర్ లు ,సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వేసవి కాలం ఉన్నందున మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో సమస్య రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ, తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ,అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారనే మాటకు అస్కారం లేకుండా చూడాలన్నారు.ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే వెంటనే ప్రత్యామ్యాయ ఏర్పాట్లు చేసి తాగునీటి వ్యవస్థకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు.

### కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ నేతలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్23):చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కు జల్ పల్లి మున్సిపాలిటీ నుండి బిఆర్ఎస్ నేతలు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంట్ డిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాంజల అర్జున్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు కదిలి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు జై సబితమ్మ,జై కార్తీక్ రెడ్డి,జై జ్ఞానేశ్వర్ ముదిరాజ్,జై కేసీఆర్,జై కేటీఆర్ అనే నినాదాలతో జల్ పల్లి మున్సిపాలిటీ రహదారులన్నీ గులాబీ మయమయ్యాయి.

### చేవెళ్ల ఎంపీగా డాక్టర్ రంజిత్ రెడ్డి విజయం ఖాయం





శంకరపల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 24) రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి విజయం ఖాయమని పిసిసి సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హనుమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుని ఆకాంక్షించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయం ఖాయమని, రాష్ట్రంలో మరియు దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్, శంకర్పల్లి మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, ఆప్షన్ సభ్యులు మహమూద్, పార్టీ సీనియర్ నాయకులు ఎజాస్, శేరి అనంతరెడ్డి, కృూఎష్ణారెడ్డి, మోహన్, బలవంత్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో మల్లు రవి గెలుపు ఖాయం

### - టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్



కద్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23): రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యులుగా, మరో పర్యాయం శాసనసభ్యులుగానే కాకుండ టిపిసిసి నేతగా, నికార్సయిన కాంగ్రెస్ వాదిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన డాక్టర్ మల్లు రవి ఈ దఫా లోక్ సభ ఎన్నికల్లో ఎంపిగా భారీ మెజార్టీని దక్కించుకోనున్నట్లు తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి సభ్యులు, ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. డాక్టర్ మల్లు రవి నామినేషన్, బహిరంగసభ కార్యక్రమానికి మంగళవారం కడ్తాల్ మండలం నుండి తరలుతున్న కాంగ్రెస్ శ్రేణుల కాన్వాయ్‌ను ఆయిల్ల జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో తరలుతున్న కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను అభినందించారు. మే 13న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలంతా చేతి గుర్తుకే ఓటువేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. బిజెనెపల్లి బహిరంగసభకు తరలినవారిలో డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేనావత్ బిక్య నాయక్,, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మా ముదిరాజ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి జహంగీర్‌బాబా, కాంగ్రెస్ నాయకులు బిచ్యానాయక్, భాస్కర్ రెడ్డి, చేగురి వెంకటేష్, జహంగీర్ అలీ, రామకృష్ణ, అశోక్, జవహర్ లాల్, బాలరాజ్,దుర్గారెడ్డి, చెన్నయ్య, మొత్య నాయక్, చెన్నయ్య, రాజేష్, రమేష్,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు : పాండురంగారెడ్డి, అత్తెల్లి అనంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) :చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్లలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల్లో ప్రతి వ్యక్తికి నరేంద్రమోడీపై ఉన్న విశ్వాసం, విశ్వేశ్వర్‌రెడ్డిపై ఉన్న నమ్మకాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పిన, ఎంత మభ్యపెట్టిన విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపును ఆపలేరన్నారు. ఈదేశానికి నరేంద్రమోడీ నాయకత్వం, చేవెళ్ల పార్లమెంట్ పరిధికి విశ్వేశ్వర్‌రెడ్డి సేవలు ఎంతో అవసరమన్నారు. కేంద్రంలో మళ్లి బీజేపీ తెలంగాణ రాష్ట్రం, దేశం అభివృద్ధి చెంతుందన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ టౌన్ అధ్యక్షులు గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి,ఐటీసీలు అధ్యక్షులు అభిషేక్‌రెడ్డి, బీజేవైఎం మధుసూదన్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, బీజేపీ నాయకులు అడ్డేట్ల శ్రీనివాస్ వైభవ్‌రెడ్డి, కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కనకమామిడి మల్లారెడ్డి, ప్రకాష్, బబ్లు గణేష్, విష్ణు, మచ్చేందర్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, భరత్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, శివశంకర్, బిట్టు, సురేందర్‌రెడ్డి, బన్నీ, శ్రీతంరెడ్డి తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి : మున్సిపల్ చైర్మెన్ రేఖయాదగిరి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టడం ఖాయమని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ రేఖాయాదగిరి అన్నారు. మంగళవారం వట్టినాగులపల్లి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి వారు పార్టీ నాయకులతో కలిసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి మాట్లాడుతూ.. ప్రచారంలో భాగంగా ప్రజలను కలుస్తుంటే నేటి కాంగ్రెస్ పాలనకన్నా నాటి బీఆర్ఎస్ పాలనే భేష్ అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, వట్టినాగులపల్లి మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్, వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బ్యాగరి విష్ణు, ఉపాధ్యక్షులు బక్కనిసాయి, సీనియర్ నాయకులు సంతోష్, కృష్ణ పాల్గొన్నారు.

### హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ బాలాంజనేయభక్త సమాజం వారి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని చందనంతో అలంకరించారు. అనంతరం భజన, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లా డుతూ.. ఆ హనుమంతుని దయ, కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## హనుమాన్ శోభాయాత్రలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : హనుమాన్ జయంతి శోభాయాత్రలతో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శంషాబాద్ లో నిర్వహించిన శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృతీ, సాంప్రదాయాలు పెంపొందడంతో పాటూ దేశ భక్తి కూడా పెరుగుతున్నారు. ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యువతలో భక్తి భావం పెరగడం దేశ ఐక్యతకు చిహ్నామని ఆయన అన్నారు. 15 ఏళ్లుగా శంషాబాద్ లో శోభాయాత్ర నిర్వహిస్తున్న స్థానిక యువకులను కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభినందించారు. అయితే ఓ వైపు యువకుల్లో భక్తి భావం పెరుగుతుండగా.. కొందరు దుర్మార్గులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం హనుమాన్ గుడిని కూల్చి వేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# ఏప్రిల్25 నుంచి ఓటర్ స్లిప్స్ పంపిణీ

- వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ



అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్(ఏప్రిల్23):ఏప్రిల్ 25 నుండి ఓటర్ స్లిప్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్ లో చేవెళ్ల పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ నియోజకవర్గం పరిధిలో పనిచేసే సెలెక్టరోల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్ పంచడంతోపాటు ఓటర్ గైడ్ ను కూడా అందించాలన్నారు. గ్రామాల్లో , మున్సిపాలిటీలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్పులు పంపిణీలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఓటర్ కు అందేలా బాధ్యతగా పని చేయాలని ఆయన సూచించారు. వికారాబాద్ నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి 284 పోలింగ్ కేంద్రాలలో 1136 సిబ్బందితో విధులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా 26 మంది సెక్టోరల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు గ్రామాల్లో, మున్సిపాలిటీలలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అన్ని



సమావేశంలో పాల్గొన్న అధికారులు

సౌకర్యాలను ఏర్పాటు చేసుకునేందుకు సన్నద్ధం కావాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్తు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, టెంట్లు సమకూర్చుకోవాలని సూచించారు. వయోవృద్ధులు, వికలాంగ ఓటర్ల సదుపాయ నిమిత్తం వీల్ చైర్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ , పంచాయతీ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నిక సామాగ్రిని చేరవేసేందుకు వీలుగా వాహనాలను సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి జోసెఫ్ కు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో వికారాబాద్, బంట్వారం తహసీల్దార్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ లు ఉన్నారు.

# జిల్లాలో ఎన్ఆర్ఈజిఎస్ పనుల్లో జాప్యం లేకుండా లేబర్ సమీకరణ చేస్తూ లక్ష్యం పూర్తి చేయాలి

- పూర్తిచేసిన పనులన్నింటికి ఎఫ్టిఓ జనరేట్ చేయాలి
- టెలికాన్సరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ జిలాప్రతినిధి,మేజర్న్యూస్ (ఏప్రిల్ 23):జిల్లాలో ఎన్ఆర్ఇజిఎస్ పనులలో జాప్యం జరుగకుండా లేబర్సమీకరణ చేస్తూ లక్ష్యం మేరకు అంచనా ప్రకారం ముందుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన టెలి కాన్ఫరెన్సు ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రోజుకు ఒక లక్షా యాభై వేల వరకు లేబర్ సమీకరణ జరగాలని ,ఎం పి డి ఓ లు , ఎం పి ఓ లు ప్రతి రోజు మీ పరిధిలో ఉన్న గ్రామాలను పర్యవేక్షించాలని తెలిపారు.గ్రామాలలో రైతులు పొలాలకు వెళ్ళే రోడ్డు పనులు రైతులతో సమన్వయ పరుచుకొని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాలలో భూమి చదును చేయడం , ముళ్ళ పొదలు తొలగించడం గ్రామ పరిశుభ్రత, త్రాగు నీరు, విద్యుత్, వీధి లైట్లు, నర్సరీ , హరితాహారం మొదలైన గ్రామ సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించే విధంగా ముందుకు వెళ్ళాలని అన్నారు.గ్రామాలలో గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ,గ్రామ స్థాయిలో పరిపాలన పరంగా పనులు చేయాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు.

ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో లేబర్ సమీకరణ చేస్తూ అనుకున్న లక్ష్యం చేరుకోవాలని అన్నారు.లేబర్ మోబిలైజేషన్ తక్కువ ఉన్న గ్రామాలపై దృష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పూర్తి చేసిన పనులన్నింటికి ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అన్నారు.ఈ సందర్భంగా కొంతమేరకు గ్రామాలలో అభివృద్ధి జరిగిందని , ఇంకా కొన్ని గ్రామాలలో పనులు జరగాల్సి ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సు లో డిర్డిఎ శ్రీనివాస్,డిపిఓ జయసుధ , ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువుగా ధగా చేస్తుంది

- మందు, బిర్యానీల పంపినే కాంగ్రెస్ పార్టీ ఎజెండా
- బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి



కొండా విశ్వేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీజేపీ లో చేరిన దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ :(ఏప్రిల్ 23):

కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను నిలువుగా దగా చేస్తుంది అని చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ నుండి బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మద్యం,బిర్యానీలే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని ఆయన మండి పడ్డారు.తాండూరు పట్టణంలోనీ ఒక ఫంక్షన్ హాల్ లో మంగళవారం నాడు జరిగిన బీజేపీ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి బూత్ కమిటీలే పునాదులు అనీ అన్నారు. రానున్న ఇరవై రోజుల మహా యజ్ఞం దిగ్విజయంగా పూర్తి చేయాలి అని ఆయన అన్నారు. ప్రతి గడపకు వీలైనన్ని సార్లు తిరగాలి అని అన్నారు. భారతీయ జనతా పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ గాలి దేశ వ్యాప్తంగా వీస్తుంది అని అన్నారు. చిత్తశుద్ధి తో పనిచేస్తూ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని పేర్కొన్నారు.తాండూరులో బీజేపీ మొదటి స్థానంలో ఉంది అని మూడవ స్థానానికి కాంగ్రెస్ పార్టీ పరిమితం ఐనది అని అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ తమ ఉనికి కోసం పోటీ చేసింది అని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి పెద్ద మోసగాడు అని కొండా విశ్వేశ్వర్ రెడ్డి మండి పడ్డారు.ఈ సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ లకు చెందిన నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీజేపీ పార్టీ లోకి చేరారు. పార్టీలోకి వచ్చిన వారికీ కొండా బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నేతలు రమేష్ కుమార్, బాలేశ్వర్ గుప్తా, మల్లేశం,నర్సింహులు,సాయిరెడ్డి, మనోహర్ రావు,భద్రు తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు నేతలు పాల్గోన్నారు.

## హరితహారం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలి

- బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్
- మైల్వార్లో హరితహారం నర్సరీని పరిశీలించిన తహసిల్దార్ వెంకటేష్



మైల్వార్లో నర్సరీని పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటేష్

బషీరాబాద్,మేజర్న్యూస్ (ఏప్రిల్ 23):హరితహారం లక్ష్యానికి అనుగుణంగా నర్సరీల్లో మొక్కలు పెంచాలని బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్ తెలిపారు.మంగళవారం ఆయన మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలోని హరితహారం నర్సరీని పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... హరితహారం మొక్కలు హరితహారం లక్ష్యాన్ని అనుగుణంగా మొక్కలు ఉండాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. నర్సరీలో మొక్కలు సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని, నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నింటినీ తొలగించి మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మొక్కలను సంరక్షించే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు. హరితహారం లక్ష్యాన్ని అనుగుణంగా మొక్కలు నాటాలని, ప్రతి ఇంటికి ఆరు మొక్కలు చొప్పున పంపిణీ చేసి వాటిని సంరక్షించే విధంగా చూడాలని సూచించారు. మొక్కలు పెంచడం వలన అవి చెడు వాయువును ఆకర్షించి స్వచ్ఛమైన ఆక్సిజన్ ను విడుదల చేస్తాయని తెలిపారు. అందువలన ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ జరగడానికి అన్నీ పార్టీలు కృషి చేయాలి

- ఈ నెల 26నుండి మే నెల 4వరకు ఓటర్ స్లిపుల పంపిణీ
- ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి



ప్రోగ్రామ్ లో పాల్గొన్నా ఆర్డీవో శ్రీనివాస్ రావు

తాండూరు మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 23): పార్లమెంట్ ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ జరగడానికి అన్నీ పార్టీ ల ప్రతినిదులు ముందుకు వచ్చి కృషి చేయాలి అని తాండూరు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం లో మంగళవారం నాడు వివిధ పార్టీలకు చెందిన నాయకులు. అధికారులతో కలిసి పార్లమెంట్ ఎన్నికల గురించీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరుగా నమోదు ఇన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ యుత వతరణంలో ముందుకు వచ్చి ఎలాంటి ప్రబోహలకు లొంగకుండా ఓటు వేయాలి అని అన్నారు. వంద శాతం ఓటింగ్ జరగడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని ఆయన చెప్పారు ఈ నెల 26నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు ఓటర్లు అందరికీ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తాం అని అన్నారు. ప్రతి ఇంటికి బూత్ లెవల్ అదికరులచే పంపిణీ చేస్తాం అని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల ను పక్కన జరగడానికి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ లావణ్య, తహశీల్దార్ లు తరశింగ్కిషన్. వెంకటేష్. మునిరుద్దిన్. రెవిన్యూ సిబ్బంది. మున్సిపల్ అధికార్లు పాల్గోన్నారు

## పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో రఘుపతి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హస్నాబాద్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్గుప్త తెలిపారు. మంగళవారం కొడంగల్ మండలంలోని హస్నాబాద్, పెద్దనందిగామ, కొడంగల్, చిట్లపల్లి, అంగడిరైచూర్ గ్రామాల్లో పీఏసీఎస్ సీఈవో రఘుపతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ మద్ధతు ధర కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 23): హన్‌మాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో హన్‌మాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని గ్రామాల నుండి కాషాయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.

★మతసామరస్యాన్ని చాటుకున్న ఎండి అసిఫ్ జానీ

:- హనమాన్ జయంతిని పురస్కరించుకుని మహమద్‌నగర్ గ్రామానికి చెందిన ఎండి అసీఫ్ జానీ బైక్‌ర్యాలీగా వచ్చిన భక్తులకు జ్యూస్, మంచినీళ్ళు అందించి మతసామరస్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఏసీసీ లక్ష్మీ నర్సింహారెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, సీఐ మక్బుల్ జానీ, ఎస్.ఐ శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకుడు సౌడపు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

★కందుకూరు మండల కేంద్రంలో తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ చేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ సభ్యులను భక్తుల అభినందించారు. కార్యక్రమంలో దెబ్బడగూడ ఎంపీటీసీ సభ్యులు ఎల్మటి లక్ష్మీ దేవే ందర్‌రెడ్డి, కొత్తగూడ మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, జిల్లా గ్రంథాయల మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, లైయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు, కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్త, ప్రధానకార్యదర్శి జంగారెడ్డి, నాయకులు దేశం సత్తిరెడ్డి, బొక్క సత్యనారాయణరెడ్డి, ఊటు మహేందర్, సామల దయాకర్‌రెడ్డి,భూమిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఘనంగా హనుమాన్ జయంతి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) ః హనుమాన్ జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల మండంలోని ఆయా గ్రామాల్లో హనుమాన్ విగ్రహాంతో శోభయాత్ర నిర్వహించి ఆలయాల్లో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. చేవెళ్లలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో సాయంత్రం సీఐ లక్ష్మారెడ్డి హనుమాన్ శోభయాత్రను ప్రారంభించారు. పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని, కులమతాలకతీతంగా పండుగలను జరుపుకుంటే సోధరభావం పెంపొందుతుందని తెలిపారు. మండలంలోని చేవెళ్ల, ముడిమ్యాల్, కుమ్మెర, కేసారం, ఎన్కేపల్లి, రావులపల్లి, చన్‌వెల్లి, పామెన, ఇక్కారెడ్డిగూడ, ఆలూర్, బస్తేపూర్, న్యాలట, మీర్జగూడ,ఖానాపూర్ తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఉత్సహ కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా జరుపుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు అత్తెల్లి విఠల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పెంజర్ల వెంకట్‌రెడ్డి, బోజిరెడ్డి, గుడుపల్లి నర్సింహ్మారెడ్డి, అత్తెల్లి అనంత్‌రెడ్డి, మంగలి యాదగిరి, కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, దేవర సమతావెంకట్‌రెడ్డి, అత్తెల్లి మధుసూదన్‌రెడ్డి, చిల్కూరి శ్రీనివాస్, రాఘవేందర్‌రెడ్డి, భక్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

# విద్యాభివృద్ధికి హెచ్.ఎంగా విష్ణువర్ధన్‌రెడ్డి కృషి మరువలేనిది

- చిన్నారుల్లో దేశభక్తిభావాలు, క్రమశిక్షణ పెంపుతో పాటు వందలాది మందిని ప్రయోజకులుగా మార్చిన ఘనత ఆయనకే సొంతం
- జి.హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి వీడ్కోలు సమావేశంలో కలకొండ మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23):కలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయులుగా కసిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదని ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి అన్నారు. పాఠశాల చిన్నారుల్లో దేశభక్తిభావాలు, క్రమశిక్షణ పెంపొందించి వందలాది మంది విద్యార్థులను ప్రయోజకులుగా మార్చిన ఘనత విష్ణువర్ధన్‌రెడ్డికే దక్కుతుందని ఆయన కొనియాడారు. మాడ్గుల మండలం కలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్‌మాస్టర్ కసిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పదవీ వీడ్కోలు సమావేశం మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంత్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, చంద్రాయన్‌పల్లి తాజా మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డితో పాటు ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి మాతృమూర్తి చల్లా శోభరాంరెడ్డి, పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం మండల అధ్యక్షులు వాడ్యాల వెంకట్‌రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి లాలునాయక్, కలకొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నెపాక రామలింగం, చంద్రాయన్‌పల్లి యూపిఎస్ ప్రధానోపాధ్యాయులు గుజ్జరి నర్సింహ్మనేత, శృతిలయ కల్చరల్ అకాడమి చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్, మాజీ ఎంపిటిసి నాయిని యాదయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై గెజిటెడ్ హెడ్‌మాస్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, గీతారెడ్డి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గడిచిన కొన్నేండ్ల కాలంగా కలకొండ జిల్లా పరిషత్‌లో విద్యాభివృద్ధికి, స్వచ్ఛంద సంస్థలు, దాతలు , ప్రజాప్రతినిధులను సంప్రదించి పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి విష్ణువర్ధన్‌రెడ్డి చేసిన కృషిని మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డితో పాటు పలువురు కొనియాడారు.విరమణ పదవికే కాని వయసుకు కాదని, ప్రభుత్వ ఉద్యోగిగా విరమణ పొందుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి రాబోవు రోజుల్లో ప్రజాసేవకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు భార్గవి,ఇర్విన్ హెచ్‌ఎం పర్వతాలు, యూటియు ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్షులు ఎం.దేవయ్య, టియూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి పులికంటి మొగులయ్య, ఆర్కపల్లి హెచ్‌ఎం లక్ష్మణమూర్తి, ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కసిరెడ్డి అశోక్‌రెడ్డి, వివిధ ఉపాధ్యాయసంఘాల నేతలు ప్రవీణ్‌కుమార్, బాల్‌నర్సింహులు, రామలక్ష్మయ్య, సుదర్శన్‌రెడ్డి,కలకొండ మాజీ కోఆప్షన్ సభ్యులు హన్మంత్‌రెడ్డి, ఎస్‌ఎమ్‌సి మాజీ చైర్మన్ పాపయ్య, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేత





మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః 2023-24 విద్యాసంవత్సరానికి గానూ మణికొండ మున్సిపల్‌లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మాంగ్యానాయక్ ఆద్వర్యంలో ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులు అత్యంత కృషి చేస్తున్నారని అన్నారు. అదే విధంగా టీచ్ ఫర్ ఇండియా ఎన్‌జిఓ వారు ప్రతి రెండు సంవత్సరాలకు పాఠశాలలకు ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించి విధ్యార్థులకు బోధన కల్పిస్తున్నారు. ఇందుకు గాను రెండు సంవత్సరాల కాలం ముగియడంతో ఉపాధ్యాయులు వర్షారాణి, అనురాధ, ప్రేమ్‌కుమార్‌లను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. 2024-25 విద్యా సంవత్సరానికి గూ పాఠశాలలోని నూతనంగా నర్సరి, ఎల్‌కెజి, యుకె జి తరగతులను విద్యాశాఖ మంజూరు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ ఆఫీసర్ నజీర్, మణికొండ మున్సిపల్ బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం వీఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు తరపున అందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. మనికొండ మున్సిపల్‌లోని సెక్రటేరియట్ కాలనీలోని ప్రతిభాస్కూల్ వద్ద చలివేంద్రం పక్కన శ్రీనాథ్ ఆర్థిక సహకారాలతో చల్లటి మజ్జిగను, రమ్యా శివ ల కూతురు అక్షర జన్య ఆర్థిక సహకారాంతో హల్దిరామ్ కట్టా మీటా ప్యాకెట్ల పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు, ట్రస్టు కోశాధికారి దిలీప్ కక్కడ, సభ్యులు ఆలస్యం నవీన్‌కుమార్, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, రచ్చా శ్రీనాథ్, సంఘ సేవకుడు శివరామకృష్ణ, మణికొండ ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్తీక్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 23): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లోనున్న దేవతల గుట్ట హనుమాన్ దేవాలయములో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు, కోఆక్షన్ సభ్యులు జి రఘునంద చారి, కళ్లెం నిరంజన్ రెడ్డి, వంగేటీ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

- పీర్జాదిగూడ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బండారి రవీందర్ ఎన్నిక


బండారి రవీందర్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23): బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన అధ్యక్షుడు బండారి రవీందర్ అన్నారు. గతం లో పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన దర్గా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరడంతో నూతన కమిటీ ఎన్నిక అనివార్యమయ్యింది. ఈ క్రమంలోనే పార్టీ వెన్నంటి ఉంటూ నిరంతరం సేవలందిస్తున్న బండారి రవీందర్ ని అధ్యక్షునిగా, ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డిని ప్రధానకార్యదర్శిగా మంగళవారం పీర్జాదిగూడా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డిల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, రఘువర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకుపోయి శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కొందరు పార్టీని నాయకులు వీడినా ప్రజలు బీఆర్ఎస్ గులాబీ జెండాకు పూర్తి అండగా ఉన్నారని స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పీర్జాదిగూడ నుంచి దక్కిన ఆధిక్యత కంటే జరుగనున్న పార్లమెంట్



మాజీ మంత్రి మల్లారెడ్డికి

ఎన్నికల్లో అంతకు మించిన మెజారిటీ లభిస్తుందన్నారు. ఉద్యమ కారుడిగా ప్రాణాలు పణంగా పెట్టి స్వరాష్ట్ర కలను సాకారం చేసి, సీఎంగా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్ నాయకత్వంలో కొనసాగుతున్న బీఆర్ఎస్ పార్టీ వచ్చే నెలలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో విజయ భావుటా ఎగురవేయనుందని జోస్యం చెప్పారు. తమపై నమ్మకంతో పార్టీ కీలక భాధ్యతలు అప్పగించడం పట్ల బండారి రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,కొడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, బండి సతీష్ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,పైళ్ల ప్రభాకర్ రెడ్డి మల్లం వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, మహిళలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్‌ల దాఖలు


నామినేషన్‌దాఖాలను స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్ 23): పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ స్థానానికి మంగళవారం రోజున (12)మంది అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడ్ సత్యం రెండు సెట్లు , తల్లాడ వెంకటేశ్వర్లు ఒక్క సెట్ నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. రాష్ట్రీయ మానవ పార్టీ అభ్యర్థిగా కె.వి.గీత కుమారి,విడుతలై చిరుతాయిగల్ కట్చి అభ్యర్థిగా మంచిని ఆంజనేయులు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. శ్రమజీవి పార్టీ అభ్యర్థిగా జక్కుల నర్సింలు, రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ అభ్యర్థిగా కొండా అప్పారావు రెండు సెట్ల నామినేషన్ పత్రా లు దాఖలు చేశారు. బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా కె.పి.విజయ కుమార్ నామినేషన్ వేశారు. అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా చేపూరి రాజు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది, స్వతంత్ర అభ్యర్థులుగా గంటా చరిత రావు,దొంతుల భిక్షపతి,ముస్త్యాల రామచంద్రం ఒక్క సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# ఈ నెల 25 నుంచి ఓపెన్ టెన్త్,ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- డీఈఓ రేణుకాదేవి వెల్లడి


డీఈఓ రేణుకాదేవి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,మేజర్‌న్యూస్(ఏప్రిల్23) :తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 25 నుండి ప్రారంభం కానున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి తెలిపారు. వికారాబాద్ జిల్లాలో పదవ తరగతిలో 654 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ కి 1095 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని , ఇంటర్మీడియట్ కు 5 పరీక్ష కేంద్రాలు, పదవ తరగతి కి 4 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తాండూర్ లో 5 కేంద్రాలు, వికారాబాద్ 4 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అని అన్నారు. 2 ప్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 9 మంది చీఫ్ సూపర్డెంట్ లు, 9 మంది డిపార్ట్మెంట్ అధికారులతో పాటు 92 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 2. 30 నుండి 5:30 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని ఎలాంటి మాస్ కాపియింగ్ కు అవకాశం లేకుండ పరీక్షలు నిర్వహించాలని, చిన్న తప్పిదం జరిగినా ఉపేక్షించేది లేదని పరీక్షలు నియమ నిబంధనల ప్రకారం స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది ఉంటారని, వేసవికాలం దృష్ట్యా ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

# కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న రామ్మోహన్ రెడ్డి


కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండలం పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అడ్వకేట్ నర్సింలు యాదవ్, లక్ష్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలో ఫార్మ్స్6,8లు పెండింగ్ లేకుండా చూడాలి.

- ఎన్నికల నిబంధనాలకు పక్కగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి


కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఏప్రిల్23):ఓటరు జాబితాలో ఫార్మ్స్6 , 8 అన్నియు పెండింగ్ లేకుండా చూడాలని, పార్లమెంట్ ఎన్నికలలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు జాగ్రతగా ఫార్మ్స్ చెక్ చేసి పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, తహసిల్దర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది అందరితో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఫారం 12 – డి క్లియర్ చేసి , మండల పరిధిలో రిపోర్ట్ ఏ ఆర్ ఓ లు, తహసిల్దార్లు చెక్ చేసి పంపించాలని అన్నారు.ఎక్కడ కూడా ఎం సి సి వాయి లేషన్ ఉండరాదని, ఆథరైజేడ్ వెహికిల్ , లౌడ్ స్పీకర్ లకు ఎప్పటికప్పుడు పర్మిషన్ ఇచ్చుకుంటూ మానిటర్ చేయాలనీ అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా ఎంత మంది ఉద్యోగులు ఎన్నికల విధులలో ఉన్న వారు సబ్మిట్ చేసిన ఫారం 12–డి లను, పోస్టల్ బ్యాలట్ కు సంబంధించి వంద శాతం పూర్తి చేయలని అన్నారు. వికారాబాద్ 10,494,తాండూర్ 19,199 ,కోడంగల్ 17,738, పరిగి 18,523 ,మొత్తం జిల్లాలో 65954 ఎపిక్ కార్డ్స్ వచ్చాయని , పోస్టల్ శాఖతో కోఆర్డినేట్ చేసుకుంటూ మూడు రోజులలో సంబంధిత ఓటరు కు అందే విధంగా ఏ ఆర్ ఓ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా లో కొత్తగా ఏర్పాటు అయిన పోలింగ్ స్టేషన్లలో అన్ని మౌలిక సౌకర్యాలు ఉండే విదంగా చూడాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్సు లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, వాసు చంద్ర, శ్రీనివాస రావు , తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ చేయడం శుభకరం.


గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):పవిత్ర పుణ్యక్షేత్రం పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి చుట్టూ గిరి ప్రదక్షణ చేయడం శుభకరం కలుగుతుందని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు.మంగళవారం కుల్కచర్ల మండలంలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కోలువై ఉన్న శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి స్వాగత ద్వారం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి నాలుగు కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీరామచంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన రామలింగేశ్వర స్వామి కొలువైన ఉన్న పాంబండకి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొని గిరిప్రదక్షిణను విజయవంతం చేశారు.

# ఇంటి నిర్మాణానికి అనుమతులు తప్పనిసరి

- ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు
- తహసీల్దార్ వై.వెంకటేషం


ప్రభుత్వ స్థలంలో చేపడుతున్న ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

బషీరాబాద్, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 23):
ఇంటి నిర్మాణానికి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని తహసీల్దార్ వై.వెంకటేషం తెలిపారు. బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో సర్వే నెంబర్ 235,లో ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం జరిగిందని స్థానికులు తహసీల్దార్‌కు సమాచారం అందించడంతో ఆయన రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్,పంచాయతీ కార్యదర్శి నర్సింలు సంఘటన స్థలానికి వెళ్లి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు.ఇంటి నిర్మాణం ప్రభుత్వ స్థలంలో చేపట్టడంతో ఇంటి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఇంటి యాజమానిని ఆదేశించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేషం మాట్లాడుతూ... ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా సహించేది లేదని, చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక కార్యదర్శి నర్సింలు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి పోరుబాటలో అన్ని పార్టీలకూ అగ్ని పరీక్ష

● గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు పార్లమెంట్ ఎన్నికలు సవాళ్లే ● దంచి కొడుతున్న ఎండలతో అభ్యర్థుల అయోమయం ● బహిరంగ ప్రచారం, ర్యాలీలకు వెనుకడుగు ● ఎండ వేడితో బయటకురాని కార్యకర్తలు ● జనసమీకరణకూ తప్పని ఇబ్బందులు ● ఉదయం, సాయంత్రం వేళల్లో పర్యటనలు ● సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం ● పోలింగ్ సమీపిస్తుండడంతో అభ్యర్థుల్లో గుబులు ● ప్రచారంలో అభ్యర్థుల మాటల తూటాలు ● కాంగ్రెస్లోకి భారీగా చేరికలు ● గెలుపుకోసం ప్రధాన పార్టీల వ్యూహాలు ● ఎండాకాలంలో రాజకీయ సెగలు



**లోక్ సభ ఎన్నికలు అన్ని పార్టీలకు దడ పుట్టిస్తున్నాయి. ఓ వైపు ఎండ వేడి.. మరోవైపు ప్రచార వే'ఢీ'తో అభ్యర్థులు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. మే 13న పోలింగ్ ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అయితే భానుడి ఉగ్రరూపంతో కార్యకర్తలకు కలిసిరావడం లేదు. జనసమీకరణ చేయడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం కష్టతరమవుతోందని అభ్యర్థులు వాపోతున్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ఈ పార్లమెంట్ స్థానానికి బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాయి. ఉదయం, సాయంత్రం వేళలలో అభ్యర్థులు ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రచారంలో అభ్యర్థుల మాటల తూటాలు పేలుతున్నాయి.. ప్రత్యర్థిని బలహీన పర్చే విధంగా ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అన్ని పార్టీల్లో చేరికల జోరు కొనసాగుతుంది. మొత్తం మీద ఈసారి ఎండాకాలంలో రాజకీయ వేఢీ' రాజుకుంటుంది.**



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) :లోక్ సభ ఎన్నికలు అన్ని పార్టీలకు దడ పుట్టిస్తున్నాయి. ఓ వైపు ఎండ వేడి.. మరోవైపు ప్రచార వే'ఢీ'తో అభ్యర్థులు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. మే 13న పోలింగ్ ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అయితే భానుడి ఉగ్రరూపంతో కార్యకర్తలకు కలిసిరావడం లేదు. జనసమీకరణచేయడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం కష్టతరమవుతోందని అభ్యర్థులు వాపోతున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలో బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాయి. ఉదయం, సాయంత్రం వేళలలో అభ్యర్థులు ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రచారంలో అభ్యర్థుల మాటల తూటాలు పేలుతున్నాయి. ప్రత్యర్థిని బలహీన పర్చే విధంగా ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అన్ని పార్టీల్లో చేరికల జోరు కొనసాగుతుంది.. మొత్తం మీద ఈసారి ఎండాకాలంలో రాజకీయ వే'ఢీ' రాజుకుంటుంది.

**గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు పార్లమెంట్ ఎన్నికలు సవాళ్లే :**

మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంటు పరిధిలోని ఏడు స్థానాల్లో మేడ్చల్, కూకట్ పల్లి, ఉప్పల్, కంటోన్మెంట్, మల్కాజ్ గిరి, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్ అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపొందింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలు సైతం జరుగుతున్నాయి. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు స్థానాలకు ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండగా బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించడానికి ప్రస్తుతం ఎమ్మెల్యేలకు సవాల్ గా మారింది. ఇదిలా ఉంటే మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు బీజేపీ తీవ్రంగా శ్రమిస్తోంది. దేశవ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తున్నందున ఆ స్థానాన్ని కైవసం చేసుకుంటామని కాషాయ నేతలు గంభీరం ప్రదర్శిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ లు కూడా ఆయా స్థానాల్లో పట్టు నిలుపుకునేందుకు ఆరాటపడుతున్నాయి.

**తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తుండగా...:**

అధికార కాంగ్రెస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానాన్ని గెలవాలని వ్యూహాలు రచిస్తుంది. బీఆర్ఎస్, బీజేపీల నుంచి పలువురు సీనియర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో హస్తంకు మరింత బలం చేకూరినట్లయ్యింది. ఆ పార్టీ అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇదిలా ఉంటే మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో ఏడు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. ఇదిలా ఉంటే గతంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎంపీగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గెలువగా ప్రస్తుతం తాను నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

**నుంర్రుంవుంంటుంన్న సూరీడు...:**



మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే 3, 4 డిగ్రీలు అధికంగా నమోదవుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండుతున్న ఎండల బారి నుంచి తప్పించుకొని ప్రచారం చేయడం కష్టతరం అవుతోందని అభ్యర్థుల అనుచరులు వాపోతున్నారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 10లోపు ప్రచారం చేసేలా ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. అయితే నిర్ణీత సమయం పెట్టుకొని ప్రచారం నిర్వహించడం ద్వారా ఆశించిన ఓట్లు వస్తాయో లేదోనని అభ్యర్థులు గుబులు చెందుతున్నారు.

**సోషల్ మీడియాపైనే ఆధారం...:**

నిప్పులు కక్కుతున్న భానుడి బారి నుంచి నుంచి తప్పించుకొని ప్రచారం నిర్వహించడం కష్టంగా మారిన నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియాపై ఆధారపడుతున్నారు. వేడి తక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం వేళల్లో సుడిగాలి పర్యటన చేయడంతో పాటు ఆయా ప్రాంతాల్లో చేసిన ప్రచారాన్ని పార్టీలతోపాటు తాము సొంతంగా ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా టీమ్ ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నారు. వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ ద్వారా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. టెక్స్ట్ మెసేజ్లు, వాయిస్ మెసేజ్లు పంపుతున్నారు. మే 13న జరిగే పోలింగ్ వరకు పోటీలో ఉండే అభ్యర్థులు అగ్ని పరీక్షను ఎదుర్కోక తప్పదు.

# దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ

● బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి గీతారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 23): దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ కేవలం భారతీయ జనతా పార్టీ అని భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వ రెడ్డి సతీమణి గీతారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం లో భాగంగా భారతీయ జనతా పార్టీ పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి గీతారెడ్డి తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి పలువురు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సమాజంలో ధర్మం అంతరిస్తున్న సమయంలో భారతీయ జనతా పార్టీ ధర్మం కోసం దేశం కోసం పనిచేస్తుందని నరేంద్ర మోడీ హయాంలో దేశం అత్యున్నత స్థానంలో నిలిచిందని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. చేవెళ్ల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.నియెజకవర్గం ప్రజల కు హనుమన జయంతి శుభాకాంక్షలు తెలియజెశారు. శంకర్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గం లో ఎక్కడికి వెళ్లినా కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం ఖాయమని ప్రజలు చెబుతున్నారని దీనితో ఆయన విజయం ఖాయం అయినట్లేనని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు కావు కేంద్ర ఎన్నికలు అని ప్రజలు గుర్తిస్తారని మళ్లీ నరేంద్ర మోడీకి పట్టం కట్టే అవకాశం ఎక్కువగా కనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సొల్లు కబుర్లు చెబుతూ కాలం వెళ్ళదీస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్తలలో విఫలమైందని రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు, కార్యకర్తలు అభిమానులు యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23): రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ పరిశీలించారు. మంగళవారం కొడంగల్ మండలంలోని రావుల్పల్లిలో 259, 260 పోలింగ్ కేంద్రాలను కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్కుమార్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్నీ పోలింగ్ కేంద్రాలను విధిగా ఎప్పటికప్పుడు తనిఖీ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మారుమూల గ్రామాల్లో ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లను చైతన్యం చేయాలని అధికారులను సూచించారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో కనీస వసతులు కల్పించాలని, వెబ్ కాస్టింగ్ చేయాలని, విధిగా పారిశుధ్య నిర్వాహణ, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. వృద్దులు, దివ్యాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం రావుల్పల్లి, కస్తూర్పల్లి చెక్పోస్టులను కొడంగల్ ఎస్సై భరత్రెడ్డితో కలిసి పరిశీలించారు. చెక్పోస్టుల దగ్గర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రతీ ఒక్కరూ ఎన్నికల కోడ్ను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి పూజలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23 )ఆమనగల్లు పట్టణంలోని అంగడి బజార్ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్, మెకానిక్ బాబా, కెఎన్ఆర్ జిల్లా అధ్యక్షులు విజయ్ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మానయ్య, మండల అధ్యక్షులు జగన్, కృుఎష్ణా నాయక్, ఫిరోజ్, ఖాదర్, కరీం, రఫీ, కొండల్, శీను నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో సాయుధ దళాలతో కవాతు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తగూడ, దాసర్లపల్లి, దెబ్బడగూడ , అన్నోజీ గూడ,గూడూరు, కటికపల్లి, లేమూరు గ్రామాలలో మంగళ వారం సాయుధ దళాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మగ్బుల్ జాని మాట్లాడుతూ... రాబోయే లోక్ సభ ఎన్నికలలో అందరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని, డబ్బు,మద్యం పంపిణి చేస్తే పోలీస్ వారికి తెలియ పర్చాలని, అరాచక శక్తుల తో అప్రమత్తంగా ఉండి శాంతి విధంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరారు. ఇట్టి కవాతు నందు కందుకూరు ఎస్ఐ సైదులు, ఎస్ ఐ శ్రావణ్ కుమార్, సీఐఎస్ఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ రాకేష్ మీనా, జవాన్లు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

- మైసిగండి హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించిన టిపిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ - కడ్తాల్ ఆంజనేయస్వామి ఆలయంలో డిసిసి అధికార ప్రతినిధి , నాయకుల పూజలు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23): కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా మండల పరిధిలోని మైసిగండి హనుమాన్ దేవాలయంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కడ్తాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బీక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యులు జహంగిర్ బాబా,కాంగ్రెస్ నాయకులు బీచ్యా నాయక్, లక్ష్మయ్య, మల్లేష్‌గౌడ్, అశోక్, సత్యంయాదవ్, లక్ష్మణ్ నాయక్,క్యామ రాజేష్, ఇమ్రాన్ బాబా, శ్రీకాంత్ మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మైసిగండిలో నిర్వహించిన పూజల్లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, మండల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జవహర్‌లాల్ నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, నాయకులు అమృనాయక్, కిషన్ నాయక్, తులసిరాం నాయక్, వినోద్ నాయక్, భోని, సీతారం, చిన్న, గోపి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో హనుమాన్ శోభాయాత్ర



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23 )హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. నిలువెత్తు హనుమాన్ విగ్రహాన్ని ఆమనగల్ పట్టణంలోని అంగడి బజార్ హనుమాన్ దేవాలయం నుండి శోభాయాత్ర ర్యాలీని మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య మున్సిపాలిటీ పాలకవర్గం గ్రామ పెద్దలు కలిసి ప్రారంభించారు. ఇక్కడి నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు పురవీధుల గుండా భారీ ఎత్తున కొనసాగింది. హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమాన్ భక్తులు వెంకటయ్య, కండె లింగయ్య, చెక్కల లక్ష్మణ్, వడ్డే రాజు, కండే సాయి, శ్రీకాంత్ సింగ్, శ్రీశైలం, టిల్లు యాదవ్, కుమార్, రాజు, రవి, భరత్, మల్లేష్ తదితరు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి : తహసీల్దార్ లలిత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఏప్రిల్ 23 : ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమనగల్లు తాహసిల్దార్ లలిత కోరారు. మంగళవారం ఆమనగల్లు మండల పరిషత్ సమావేశపు హాలులో స్వీప్, ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దివ్యాంగులు, వయోవృాఎద్దులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకునే దివ్యాంగులు వయో వృాఎద్దులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి గుండా మున్సిపాలిటీ సిబ్బంది, అంగన్వాడి తహసిల్దార్ ఆర్పిలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తుందని ఓటును ప్రలోభాలకు లోనై దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. ఓటరు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని బలమైన ప్రజాస్వామ్యం కొరకు ఘనమైన భాగస్వామ్యం అవసరమని అన్నారు. అనంతరం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వసంత, ఐసిడిఎస్ సిడిపిఓ రోజా, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ ఐ అంగన్వాడి సూపర్వైజర్లు, ఏపీఎం, బి ఎల్ ఓలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అభయాంజనేయ స్వామి దేవాలయంలో కొనసాగుతున్న పూజలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23 )మండలంలోని ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గౌరారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు, యజ్ఞ కార్యక్రమాలు వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దేవాలయానికి సంబంధించి దేవాలయ ప్రతిష్ట, బింబ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగ ను న్నాయి. ఈనెల 23 మంగళవారం అరణీమథనం, యాగశాల ప్రవేశం, జలధి వాసము తదితర కార్యక్రమాలు దేవాలయ కమిటీ.. ఆకుతోట పల్లి గ్రామ ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణల ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. దాతలు కొండలరావు లక్ష 116 లు సిహెచ్ దామోదర్ రావు విగ్రహ దాత, 1,50,000, గుండాల రాఘువేంద్రరావు లక్ష 116 లు సిహెచ్ అనిల్ రావు రూ.51000 లను విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిట్టి గౌరీ భాస్కర్ రావు, వెంకట్రాములు, అంజన్ రావు, నిట్ట మంగమ్మ నారాయణ, చిట్టి గౌరీ శ్రీనివాస్ రావు, నిట్ట కొండల్, చిట్టి గౌరీ సీతారా మారావు, సాయి రెడ్డి, పాపిరెడ్డి, లక్ష్మణ్ రావు, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చింతపట్లలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

- జాన్సన్ కంట్రోల్స్ కంపెనీ మేనేజర్ రాజ్ కుమార్
- యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ మేనేజర్ సుబ్బరాజు



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 23): మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో జాన్సన్ కంట్రోల్స్ కంపెనీ సహకారంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో పలు అభివృాఎద్ధి కార్యక్రమాలు నిర్మాణ పనులు చేపట్టారు. మంగళవారం ఆయా సంస్థ మేనేజర్లు రాజ్ కుమార్. వెంకట్ సుబ్బరాజు సంస్థ సభ్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం వాళ్లు మాట్లాడుతూ ఈ గ్రామంలో 14 ఇంకుడు గుంతలు నిర్మాణ పనులు చేపట్టారు. వర్షానికి నీటి నిలువ చేసుకోవడానికి ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల బిల్డింగ్ పై ఫ్లోరింగ్ మరమ్మతులు చేపట్టారు. తరగతి గదిలో 14 లైట్స్. 14 ఫ్యాన్లు వేయించారు.

అలాగే ప్రైమరీ పాఠశాలలో తరగతి గదులకు రంగులు. డోర్లు. కిటికీలకు రిపేర్లు. వంటగదికి మరమ్మతులు. ప్రవరి గోడ కు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలకు ఆర్థికంగా ఆదుకోవడానికి మా సంస్థలు ఎప్పుడు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రైవేట్ సమస్త



మేనేజర్లకు గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థులు కృాఎతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభారాణి. సల్మాన్. రాజు. స్పెషల్ ఆఫీసర్ సందీప్ కుమార్. సాబే ర్. మస్కు పృాఎథ్వి. మచ్చ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు కాలనీలలో విద్యుత్ దీపాలు లేక అంధకారంలో ఉన్నాయని కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు నవీన్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. బీజేఎంసీ పరిధిలోని ఓంనగర్ కాలనీ, ధాత్రి కాలనీలతో పాటు పలు కాలనీలలో చాలా రోజుల నుంచి విద్యుత్ దీపాలు వెలగడం లేదన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ లో చాలా మంది ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు శ్రద్ధ చూపడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కార్పోరేషన్ అధికారులు విద్యుత్ మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో...చల్లా నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 23): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్ల గూడ వివేక్ నగరంలో హనుమాన్ జయంతి వేడుకల్లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి శోభా యాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జిల్లాల నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధాల దశరథ, జనరల్ సెక్రటరీ సుగుణ, ఎరుకల మురళి గౌడ్, సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

★ గుండ్ల శ్రీనివాస్ మహారాజ్‌తోపాటు పలువురు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 23): కే ఎల్ ఆర్ జన్మదిన శుభాకాంక్షలు గుండ్ల శ్రీనివాస్ మహారాజ్ తో పాటు పలువురు నాయకులు తెలియజేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ దావూద్ ఖాన్ గూడ సర్వేనెంబర్ 2 భూ బాధితులు గుడ్ల శ్రీనివాసు మహారాజ్, కర్రే రమేష్ కర్రే ఉమా కాంత్ సురేష్ తదితరులు మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కుర్మల్ గూడలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 23): మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కుర్మల్ గూడ లో జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెదబావి సుదర్శన్ రెడ్డి, ఎల్లేష్, బొద్ర మోనీ మధు, జంపయ్య, గిరి ముదిరాజ్, కాలనీవాసులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవతల గుట్టలోని ఆంజనేయస్వామికీ ప్రత్యేక పూజలు

★టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 23): బాలాపూర్ సమీపంలోనున్న దేవతల గుట్ట లోని ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు కార్పొరేషన్ మేయర్ దంపతులు నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ లో మంగళవారం నాడు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దేవతల గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి,బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఎర్ర జైహింద్, కళ్లెం నిరంజన్ రెడ్డి, శివారెడ్డి, ఇక్కే కొండల్, గిరి ముదిరాజ్, హనుమాన్ భక్తులు, కాలనీవాసులు యువకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేఎల్ఆర్ పుట్టినరోజు వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్23):మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.కేఎల్ఆర్ పుట్టినరోజు సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఉపసర్పంచ్,కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్,తయ్యాబ్, కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, శ్రీనివాస్,నవాజ్,బాబు,బాలాజి,సలీం,ఖలీఫా,అస్లం,చాంద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 23): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన గారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. కేఎల్ఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం ఆయన నివాసంలో కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాణ ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, వెంట్రామ్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, హన్మంత్‌రెడ్డి, సయ్యద్ అజీజ్, వట్నాల ఈశ్వర్ గౌడ్, కళ్ళెం సదానంద్ గౌడ్, కొలను విజ్ఞేశ్వర్‌రెడ్డి, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, ఆనేగౌని పాండు గౌడ్, రాంభూపాల్‌రెడ్డి, వరికుప్పల బాల్‌రాజ్, చెంచు గణేష్, బాల మల్లేష్ యాదవ్, గండు నర్సింహ, వెంకటేష్, గంగాపురం కవితారెడ్డి, వీరారెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బడగూడలో ఘనంగా హన్‌మాన్ జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 23): కందుకూరు మండలం దెబ్బగూడ గ్రామంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హన్‌మాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. హన్‌మాన్ దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్మటి లక్ష్మి, మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావ ణి, నాయకులు ఏనుగు జంగారెడ్డి, ఎల్మటి దేవేందర్‌రెడ్డి, భజరంగ్ దళ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో వైభవంగా హనుమాన్ జయంతి వేడుక







శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : హనుమాన్ జయంతి పురస్కరించుకొని శంషాబాద్ మండల మునిసిపల్ వ్యాప్తంగా హనుమాన్ విగ్రహాలతో భారీ శోభా యాత్ర మంగళవారం ఘనంగా జరిగాయి. భాక్తులు తలపాగా చుట్టుకొని డప్పుల దరువులు నృత్య విన్యాసాలతో భారీగా శోభా యాత్ర నిర్వహించారు. వివిధ గ్రామాలలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆలయాల వద్ద అన్నప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 44వ జాతీయ రహదారిపై హనుమాన్ ర్యాలీలతో మార్మోగిపోయింది. డీజే శబ్దాలతో యువత తన్మయంతో నృత్యాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎలాంటి అసాంఘిక హింసాత్మక ఘటనలు జరగకుండా పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : సీపీఐ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ విడుదల సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ... కార్మికుల సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని జర్నల్ ఎలక్షన్లలో ఓటు ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పార్లమెంట్ పర్వతాలు పిలుపునిచ్చారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే గోడపత్రికలను సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి జిల్లా సమితి సభ్యుడు ఆర్ యాదగిరి ఏఐటీయూసీ జిల్లా ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి లతో కలిసి ఆయన శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మంగళవారం నాడు విడుదల చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను .కనీస వేతనాల చట్టాన్ని .సమ్మె చేసే హక్కును. సంఘం పెట్టుకునే హక్కును. కార్మిక సంఘాలు సాధించాయి పోరాడి సాధించిన చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి చట్టాలను కార్మిక కోడ్ లలోకి మార్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశాడని ఆయన మండిపడ్డారు మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం నరేంద్ర మోడీ నిర్వీర్యం చేసిన చట్టాలను నిలబెట్టుకోవడానికి వాటిని పొందడం కోసం సమరశీల కార్మిక పోరాటాల నిర్వహించాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారుఇండస్ట్రియల్ ఏరియాలో కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయడం లేదని వారందరికీ కనీస వేతనాలు చట్టాలను అమలు చేసి జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశాడుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ వనంపల్లి జైపాల్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవేందర్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు అన్యపు ప్రభు ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో ఉచిత మజ్జిగకు విశేష స్పందన - మజ్జిగ ఆరోగ్యానికి మంచిది- కందుకట్ల సిద్దు రెడ్డి



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : వేసవికాలంలో ప్రజల ఆరోగ్యానికి మజ్జిగ చాలా మంచిదని అందుకే మజ్జిగ కేంద్రాన్ని శంషాబాద్ నేషనల్ హైవే 44 బ్రిడ్జి కింద ఏర్పాటు చేశామని కందుకట్ల సిద్దు రెడ్డి అన్నారు. సామాజిక సేవలో భాగంగా ఈనెల 8వ తేదీన శంషాబాద్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ కింద తన సొంత నిధులతో ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు . బస్ స్టాప్ సమీపంలో ఉన్న మజ్జిగ కేంద్రం వద్ద మజ్జిగ తాగడానికి ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారు. మంగళవారం ప్రముఖ హీరో బొద్ధం ఇంద్రసేన తో కలిసి కొద్దిసేపు ప్రజలకు మజ్జిగ పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం మంచి మనసుతో ఇచ్చే దీవెనలు పొందాలని ఉద్దేశంతో తాను మజ్జిగ ఏర్పాటు చేశానని తెలిపారు. గతంలోనూ ప్రజలకు సంపూర్ణ భోజనం అందించడం కోసం ఉచిత భోజనాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా సంతోషంగా ఉండడం తన అభిమతమన్నారు. ఎండ వేడిమి కారణంగా వడదెబ్బ తగిలి ప్రజలు అనారోగ్యం పారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మజ్జిగ సేవించాలని అన్నారు. జాతీయ రహదారి కింద ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయుడు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్‌రెడ్డి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలి



## చేవెళ్ల మండల కాంగ్రెస్ పిలుపు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) ః రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి గోనె సరితాప్రతాప్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం చేవెళ్లలోని బాలాజీ నగర్, గణేష్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు పేద ప్రజలకు ఎన్నో సంక్షేమాభివృద్ధి పథకాలు అమల వుతా యన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే రంజిత్‌రెడ్డిని గెలిపించుకుంటే చేవెళ్ల ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. పార్లమెంట్‌లో ప్రజల కోసం కొట్లాడే నాయకుడు రంజిత్‌రెడ్డి అని, ఆయన గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి. శ్రీనివాస్‌గౌడ్, ముడిమ్యాల సొసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఎంపీటీసీ పెంటయ్యగౌడ్, మాజీ సర్పం పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, నాయకులు అత్తెల్లి రవీందర్, రాములు, దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో మహిళా ఉద్యోగినిపై ఉన్నతాధికారి వేధింపులు

**- మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి - సీడీఎంఏ దివ్య ఆదేశాలతో విచారణ జరిపిన జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ఉమా**

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మహిళా ఉద్యోగినిపై ఓ ఉన్నతాధికారి వేధిస్తుండటం కార్పోరేషన్ కార్యాలయంలో కలకలం రేపింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ విచారణ నిర్వహించారు. వివరాల ప్రకారం.. మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగినిపై ఉన్నతాధికారి మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడుతున్నాడు. రోజురోజుకు పెరిగిన వేధింపులను భరించలేక మహిళా ఉద్యోగిని సీడీఎంఏ అధికారిణి దివ్యకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు స్పందించిన దివ్య జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ఉమాను విచారణ జరిపించాలని ఆదేశించారు. దివ్య ఆదేశాలతో మంగళవారం ఉమా మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో విచారణ జరిపి నివేదిక పంపించారు. ఈ మేరకు బాధితురాలు మాట్లాడుతూ.. ఉన్నతాధికారి వేధింపులకు తాను మాత్రమే కాకుండా ఇతర మహిళా ఉద్యోగిణులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను ఫిర్యాదు చేశాననే కోపంతో ఏదో రకంగా వేధించి ఉద్యోగంలో బదిలీ చేయడానికి



ప్రయత్నిస్తున్నారని తెలిపారు. బీజేఎంసీ కార్యాలయంలో మహిళా ఉద్యోగస్తులకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.

# శ్రీలంకలో ఘనంగా బక్ పూర్ణిమ పోయ దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బుద్ధ భగవానుడి శ్రీలంకకు రెండవసారి వచ్చిన సందర్భంగా మంగళవారం శ్రీలంకలో బక్ పూర్ణిమ పోయ రోజును ఘనంగా జరుపుకున్నారు. ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా, కొలంబోలో భారతదేశం యొక్క గొప్ప బౌద్ధ వారసత్వంపై ప్రదర్శనను ఏర్పాటు చేశారు. శ్రీలంకలోని బౌద్ధమత అనుచరులలో ఈ రోజు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది, అందుకే దేశంలో బక్ పూర్ణిమ పోయా రోజును మతపరమైన సెలవుదినంగా కూడా ప్రకటించారు. మతపరమైన పండుగను జరుపుకోవడానికి ఇక్కడ ఒక గొప్ప కార్యక్రమం నిర్వహించబడింది, ఇందులో భారత హైకమిషనర్ సంతోష్ ఝా పాల్గొన్నారు. బక్ పూర్ణిమ పోయ రోజు సందర్భంగా, హైకమిషనర్ సంతోష్ ఝా మరియు పరమ ధమ్మ చెతియా పిరివెన వేనా చీఫ్ ఫంక్షనరీ డాక్టర్ మైతిపే విమలసార మహా థెర పిరివెనాలో భారతదేశ బౌద్ధ వారసత్వంపై ప్రదర్శనను ప్రారంభించారు అని కొలంబోలోని భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. . ఈ కాలంలో బౌద్ధం మరియు భారతదేశానికి సంబంధించిన పుస్తకాలు కూడా విరాళంగా ఇవ్వబడ్డాయి. కొలంబోలోని హైకమిషన్ ఆఫ్ ఇండియా మొబైల్ ఎగ్జిబిషన్ సిరీస్‌లో ఈ ఎగ్జిబిషన్ మూడవది, ఈ సంవత్సరం ప్రతి పోయా రోజు (పౌర్ణమి) నాడు వివిధ బౌద్ధ ప్రార్థనా స్థలాలలో ప్రదర్శించబడుతుందని భారత రాయబార కార్యాలయం ఒక పోస్ట్‌లో తెలిపింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ .భారతదేశం నుండి ఉద్భవించిన బౌద్ధమతం శ్రీలంకలో కూడా ఒక ముఖ్యమైన మతం. రెండు దేశాల మధ్య పురాతన కాలం నుండి బలమైన సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి, అవి ఇప్పుడు బలపడుతున్నాయి. భారత ప్రభుత్వం మరియు భారత హైకమిషన్ కృషితో, భారతదేశం ఇప్పుడు ద్వీప దేశంలో రామాయణానికి సంబంధించిన ప్రదేశాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతోంది.

# అట్టహాసంగా చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని, చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేద్దామని శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో భాగంగా రాజేందర్నగర్ లోని తహసీల్దార్ కార్యలయంకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సింధు ఆదర్శ్ రెడ్డి, మంజుల రఘునాథ్ రెడ్డి, రోజాదేవి రంగరావు, మాజీ కార్పొరేటర్ సాయి బాబా, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో ఎమ్మెల్యే గాంధీ నివాసం వద్ద జెండా ఊపి భారీ వాహన శ్రేణి ర్యాలీతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కాసానిని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇద్దామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించుకుందామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బుక్క వేణుగోపాల్





శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : హనుమాన్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలో అమ్మపల్లి శ్రీ సీతరామ చంద్రస్వామి ముక్కద్వారం నందు గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి అభిషేకము మరియు దుప్పదీప నైవేద్యం అందచేసిన స్వామి సేవలో చార్ధన్ కేదార్నాథ్ దేవస్థానం స్థానిక స్వామివారు శ్రీ శ్రీ శ్రీ మహంత్ ఘనంద్ గిరి బాబాతో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ అనంతరం కేవీఎం సోదరులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నానవల్ల కుమార్ యాదవ్, మల్కారం సొసైటీ డైరెక్టర్ బుక్క కృష్ణ, మేండే కుమార్ యాదవ్ ,బీజేవైఎం శంషాబాద్ మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్ కుమార్,బిజెపి నాయకులు బూరుకుంటా గోపాల్, ఎలాగని నగేష్ ,బూరుకుంటా సంజీవ ,కనకమామిడి విష్ణు, కనకమామిడి కిట్టు, పర్వతం వినోద్ కుమార్, మంచే శ్రీనివాస్ , నీరటి వీరేష్, మెడిబాయ్ శ్రీనివాస్ ,శ్రీకాంత్, ప్రశాంత్ కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జల్‌పల్లిలో కారు దిగిపోతున్న నేతలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేతలు జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్23): పార్లమెంట్ ఎన్నికలవేళ జల్ పల్లి మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణలు మారి పోతున్నాయి. ప్రతిపక్ష బిఆర్ఎస్ నుంచి నేతలు ఒక్కరొక్కరిగా కారు దిగి కాంగ్రెస్ లోకి వెళ్ళిపోతున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ షాహినగర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు మిర్జా షాకీర్ బేగ్,సయ్యద్ అబ్దుల్ రావూఫ్ తో కలిసి బిఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పు కున్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తమకు సరైన సంక్షేమ పథకాలు అందుతాయని గ్రహించే జల్ పల్లి ముస్లిం మైనార్టీ సోదరులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు అందించి,మైనార్టీ సోదరులకు అండగాఉంటామని అన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ 16, 15 డివిజన్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు సుజాత, కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇస్తామన్నా ఆరు గ్యారంటీలలో ఏ గ్యారెంటీ అమలు చేయలేదని, కెసిఆర్ ఉన్నప్పుడే అన్ని పథకాలు ప్రతి ఇంటి గడపకి అందాయని చెప్పారు. ఈసారి కారు గుర్తుకు ఓటేసి మన స్థానిక అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని కాలనీవాసులు తెలియచేసారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ టీవీ నైన్ ఎక్స్క్లూజివ్ ఇంటర్వ్యూను వీక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాస్, స్టాలిన్ రెడ్డి, కాదరయ్య, ప్రవీణ్, నాయకులు సాంబశివరెడ్డి, దశరథ్,స్వామి, నిరుడు యాదగిరి, గోపల్ కృష్ణ ముదిరాజ్ ,దూసకాంతి వెంకటేష్, విద్య సాగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సంధ్య రాణి, ఎన్ఎంసి సన్నీ, వినోద్ కుమార్, స్థానికులు ప్రతిభ, రామ, రాజేశ్వరి, సోను, మహిమ, మెహబూబ్, అరుణ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో కన్నుల పండుగగా హనుమాన్ జయంతి వేడుకలు



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః హనుమాన్ జయంతిని పురస్కరించుకోని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను విశ్వహిందూపరిషత్ అధ్యక్షుడు రమేష్ నాయుడు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. స్వామివారి ఆలంకరణ స్వామివారికి పూలమాళలు, తమలపాలు, అరటిపళ్ళతో స్వామి వారిని వేదపండితులచే అర్చించుకున్నారు. గుడిప్రాగణంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవాదాయ శాఖ, రాజగోపాల్ భజన మండలి సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షుడు ముక్తానాగ రమేష్ నాయుడు మాట్లాడుతూ.. హనుమాన్ చాలీసా నేర్చుకోవడం వల్ల మానసిక మానసిక ప్రశాంతత చేకూరుతుందని, స్వామివారి కృపకు పాత్రులైనందుకు భక్తులకు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముక్తేశ్వర్ రెడ్డి. బీనవేణి యాకస్వామి రెడ్డి, ఎం.ఉషారాణి, కృష్ణవేణి, ఇందిర, అరుణ యాదవ్,ప్రభాకర్, జితేందర్ ఐలేష్ నాగరాజు కార్పోరేషన్ పెద్దలు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకు కమిటీతరున కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం భక్తులకు అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

● డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జ పూడూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మిర్జాపూర్ గ్రామంలో మండల అధ్యక్షులు సురేందర్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సుభాష్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్బూల్, అశోక్ ,సత్తార్, రహీం, శ్రీనివాస్ తయ్యపు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక ను రక్షించిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్ఐ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః మైనర్ బాలికను వికారాబాద్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్ఐ రక్షించారు. ఆర్పిఎఫ్ వికారాబాద్ సిఐ రాజేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటల ప్రాంతంలో ఆర్పిఎఫ్ ఎస్ఐ స్వర్ణ కుమారి, హెడ్ కానిస్టేబుల్ మణితో పాటు ప్లాట్‌ఫారం నెం.2లో విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ట్రైన్ నెంబర్ 12747 పల్నాడు ఎక్స్‌ప్రెస్లో పెద్దలు ఎవరు తోడు లేకుండా ఒక తెలియని మైనర్ బాలికను గమనించారు. వెంటనే ఆ మైనర్ బాలికను సురక్షితంగా ఉంచి, వికారాబాద్‌లోని ఆర్‌పిఎఫ్ పోస్ట్‌కు తీసుకువచ్చి వివరాలు అడిగారు. మైనర్ బాలిక తన పేరు బొల్లడిగి శరణమ్మ అని వయస్సు 13 సంవత్సరాలు ఉంటానని తెలిపినట్లు చెప్పారు. తనది కర్ణాటకలోని వాడిలో ఉంటానని చెప్పినట్లు వివరించారు. తదుపరి సంరక్షణ, రక్షణ కోసం ఆమెను చైల్డ్ లైన్ కు చెందిన జి.మహేష్, కేస్ వర్కర్, అశ్విని కేస్ వర్కర్‌కు అప్పగించినట్లు ఆయన చెప్పారు

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

● ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నాయకులు

పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 23)ః ధైర్యానికి పరాక్రమానికి ప్రతీక ఆంజనేయస్వామి అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎనికేపల్లి గ్రామం పరిధిలోని విష్ణుగుడెం ఆంజనేయస్వామి ఆలయంలో స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామివారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రైతులకు బాగా పంటలు పండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది అల్లెంకలనారాయణ వారి కుటుంబ సభ్యులు గత 20 సంవత్సరాల క్రితం ఆలయ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. సోమ మల్లికార్జున్ భక్తులకు ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేసి అన్నదాన ప్రభువులుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సోమ నర్సింలు రాజేందర్ రెడ్డి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా జరుపుకున్న హనుమాన్ జయంతి వేడుకలు

● వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు



హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే,నాయకులు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః తాండూరు పట్టణంలో మంగళవారం నాడు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా హనుమాన్ జయంతి వేడుకలను పండగ వాతావరణంలో జరుపుకున్నారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ దగ్గరలో గలా స్టేషన్ హనుమాన్ మందిరం నుండి భారీ ఊరేగింపు గా బయలుదేరి,పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎక్కడ చూసినా జై హనుమాన్ అనే నినాదాలతో పట్టణం దద్దరిల్లిపోయింది. ఈ హనుమాన్ జయంతి వేడుకల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తోపాటు ఆయా పార్టీలకు చెందిన నేతలు:రమేష్ కుమార్,శివకుమార్,మనోహర్ రావు,పాండు, కృష్ణ ముదిరాజ్, జుంటుపల్లి వెంకట్,కాంగ్రెస్ పార్టీ నేతలు:శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,ప్రభాకర్ గౌడ్, బతుల వెంకట్ తోపాటు, హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎబ్బానూర్ గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః మండల పరిధిలోని ఎబ్బానూర్ గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవా లను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు శివాలయ,హనుమాన్ మందిరంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞ కార్యక్రమం నిర్వహించి ఆ దేవదేవతలకు పూజలు అర్పించాడు.శివపార్వతులను వీధుల గుండా ఊరేగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు పట్లోళ్ల దివాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,కమలాకర్ రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, చాకలి మల్లేశం, కుర్వ బీరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

● విద్యార్థులు అభద్రతా భావానికి లోనుకావొద్దు

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామి



అధికారి డా.రఘు నాథ స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయితే అభద్రతాభావానికి లోను కావొద్దని జిల్లావైద్యా ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్: టి.రఘు నాథ స్వామి మంగళవారం ఒక ప్రకటనలోపేర్కొన్నారు. నేడు ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలఫలితాలు వెలువడనున్న నేపథ్యంలోవిద్యార్థులుఒత్తిడికి లోనుకావొద్దనిచెప్పారు. ఒక వేళ ఫెయిల్ అయితేపట్టుదలతో చదివి సప్లిమెంటరీలోపాస్ కావాలే తప్ప ఆత్మహత్యకు పాల్పడవద్దన్నారు. మానసిక సమస్యలుఉంటే టెలిమానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416) కు కాల్ చేయాలని సూచించారు. వైద్యులు ఉచితంగాకౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు. ప్రత్యేకంగా కౌన్సెలింగ్ అవసరమనిగుర్తిస్తే కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వజనరల్ ఆస్పత్రిలోని మానసిక ఆరోగ్యవిభాగాన్నిసంప్రదించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామిసూచించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 23)ః మండల పరిధిలోని జుంటుపల్లి, యాలాల, చెన్నారం అక్కంపల్లి పలు గ్రామాలలో ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు. తమ్మలి అశోక్ పూజారి ఉదయం దీపారాధన చేసి పూజలు ప్రారంభించారు.రుద్ర సూక్తమ,ఫల పంచామృతాలు, వివిధ రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా తమలపాకులతో అలంకరించి నిర్వహించారు. ఈ కార్యక్రమం కోయిలకొండ భీములు, చరణయ్య గౌడ్, టైలర్ రాములు, యువకులు భజరంగ్ దళ్ కార్యకర్తలు తదితర భక్తులు హనుమాన్ జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదము స్వీకరించారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● సీఈఓ బక్కరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ హమ్లా నాయక్



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీఈఓ బక్కరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ హమ్లా నాయక్ అన్నారు. మంగళవారం చౌడాపూర్ మండలంలో పూరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే పూరి కొనుగోలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ షో కార్యక్రమం విజయవంతం



శ్రీకాంత్ రెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 23)ః దోమ మండల్ కేంద్రంలోని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డిధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని దోమ మండల కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ భారీగా జనసంఘకరణతో విజయవంతం చేశారని కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్క కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మల్కాజ్‌గిరి పార్లమెంట్లో కాంగ్రెస్ విజయం తథ్యం

- 3వ వార్డు కౌన్సిలర్ జాకెట దేవ
- పేద ప్రజల ముద్దుబిడ్డ పట్నం సునీత మహేందర్ రెడ్డి
- ఒక పార్టీ మతతత్వం, మరొక పార్టీ ప్రాంత్రీయతత్వంతో పనిచేస్తుంది

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) :మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని... కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని మేడ్చల్ పురపాలక సంఘం మూడవ వార్డు కౌన్సిలర్ జాకెట దేవ దీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన సూర్య దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ అధికారం చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం వందరోజుల్లో బ్రహ్మాండమైన అభివృద్ధి చేశామని, గత పదేళ్ళలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేసి చూపిస్తారని అన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరిట లక్షల కోట్లు దోచుకున్నారాన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని నేను ఛాలెంజ్ చేస్తున్నానన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేసీఆర్ కుటుంబం మాత్రమే మిగిలిపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని...

చెయ్యి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతుందని పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని వాటిని మానుకోవాలన్నారు. ఒక పార్టీ మతతత్వంతో పనిచేస్తే మరో పార్టీ ప్రాంతీయతత్వంతో పనిచేస్తుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి ఎంపీగా పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని అభిప్రాయం వ్యక్తం చేశారు.



# నేడు నామినేషన్ దాఖలు చేయనున్న బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి

- హాజర్ కానున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- బీఆరెస్ శ్రేణులు తరలి రావాలని పిలుపు





షామిర్ పేట,మేజర్ న్యూస్( ఏప్రిల్, 23): మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి నేడు బుధవారం ఏప్రిల్ 24న, మల్కాజిగిరి బి.ఆర్.ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇందుకు సంభందించి సోమవారం అలియాబాద్ లోని సి.ఎం.ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశం లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గానికి పార్టీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి ని అధిష్టానం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనితో, ఆయన బుధవారం పాడ్యమి న నామినేషన్ దాఖలు చేసుకునేందుకు సిద్ధమౌతున్నారు.

**హాజర్ కానున్న కే.టీ.ఆర్ ... కార్నర్ మీటింగ్ ఏర్పాటు:**

బి.ఆర్.ఎస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇక్కడకు వస్తున్నట్టు తెలిసింది. ఈ సందర్భంగా, జిల్లా పార్టీ ఇక్కడ దొంగల మైసమ్మ బస్ స్టాండ్ వద్ద ఉదయం 10.30 గంటల కు కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసింది. ఇందులో కేటీఆర్ పార్టీ క్యాడర్ ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, మేయర్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు,ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన నున్నారు. ఈ నామినేషన్ దాఖలు, కార్నర్ మీటింగ్ ను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.





ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 23):
ఘట్‌కేసర్‌లో మల్కాజిగిరి పార్లమెం ట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి స్థానిక కౌన్సిలర్‌లు, నాయకులతో కలిసి ఆయా వార్డులో ఇంటింటికి వెళ్లి కేసీఆర్ సర్కారులో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 23): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో ఎర్త్‌డే సందర్భంగా పోస్టర్ మేకింగ్ పోటీని నిర్వహించారు. యూనివర్సిటీ ఎన్ సిసి యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాడెట్లు పాల్గొనగా, ప్రథమ, ద్వితీయ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిటిఓ డా.చెన్నకేశ మల్లేష ఉన్నారు.

## సంస్కృతిలో పాలిసెట్–2024 ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ: పిన్సిపల్ కె.శివకేశవ్‌రెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 23): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లోని సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(పాలిటెక్నిక్) కళాశాలలో పాలిసెట్–2024 ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ కె.శివకేశవ్‌రెడ్డి, కోఆర్డినేటర్‌లు జె.మోహన్, డి.మణికుమార్ తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు శిక్షణకు అర్హులని, ఈ నెల 25 నుండి శిక్షణను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గత 12ఏళ్లుగా తమ కళాశాలలో పాలిసెట్ ప్రవేశపరీక్షకు ఉచితంగా శిక్షణను అందిస్తున్నామని, పాలిసెట్ ప్రవేశపరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు తగు శిక్షణను ఇచ్చి రాణించడంలో సహాయపడుతున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాల ప్రతినిధులు 9505518259, 9550208072 సంప్రదించాలని ప్రిన్సిపల్ శివకేశవ్‌రెడ్డి కోరారు.

## బాబా గూడలో అక్రమ షెడ్ల నిర్మాణాలు చోద్యం చూస్తున్న పంచాయతీ కార్యదర్శి



**అనుమతులు లేని అక్రమ షెడ్డు**

షామిర్ పేట,మేజర్ న్యూస్(ఏప్రిల్,23):శామీర్పేట మండలం బాబాగూడా గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేని అక్రమ షెడ్ల నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీకి కూత వేటు దూరంలో అక్రమ షెడ్లు నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని అన్నారు. అక్రమ షెడ్ల నిర్మాణాల వెనుక అధికారుల హస్తం ఉన్నట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పేర్కొన్నారు. పేదవాడు చిన్న ఇంటి నిర్మాణం చేసుకుంటేనే కూల్చివేసే అధికారులు.. అక్రమ షెడ్ల నిర్మాణంలో తాత్సారం వహిస్తున్నారని అన్నారు.దీని వల్ల గ్రామ పంచాయతీకి భారీగా నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్న అక్రమ షెడ్ల నిర్మాణాలకు కనీసం నోటీసులు సైతం జారీ చేయకపోవడం విచారకరమని తెలిపారు.ఇదే విషయమై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.